RNI NO. TELTEL/2023/87655

29-11-2025

# దీక్ష ప్రభ

శనివారం

సంపుటి : 03 సంచిక : 217 పేజీలు : 4 | రూ.5

www.deekshaprabhadaily.com

Follow: deekshaprabha




## హైదరాబాద్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి: కిషన్ రెడ్డి

**హైదరాబాద్, దీక్షప్రభ:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాదిలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి శుక్రవారం కేంద్రమంత్రి పరిశీలించారు. హైదరాబాద్‌లోని అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది అందుబాటులోకి తెస్తామన్నారు. హైటెక్ సిటీతో పోటీపడే విధంగా అక్కడి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. రూ.35 కోట్లతో రెండు విడతలుగా పనులు జరుతున్నాయని, వచ్చే ఫిబ్రవరిలోపు తొలి విడత పూర్తవుతాయన్నారు. సంక్రాంతి సందర్భంగా 16 ప్రత్యేక రైళ్లు ఇక్కడ ఆపుతామని పేర్కొన్నారు.

కో..అంటే కోకాపేట

## కోట్లల్లో ఎకరం

తాజాగా ఎకరం 151 కోట్లకు అమ్మకం

నియోపోలీస్ ప్లాట్ల వేలంలో రికార్డుస్థాయి ధరలు




**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** భూమిలో బంగారం పండుతుందని అంటుంటారు. కానీ భూములు బంగారమయ్యాయని ఇప్పుడు నిరూపితం అయ్యింది. హైదరాబాద్ లో భూముల విలువ బంగారాన్ని మించి పెరిగిపోయి రికార్డు సృష్టిస్తున్నాయి. కోకాపేట్ పరిసర ప్రాంతాల్లో కోట్లు పలుకుతున్నాయి. శుక్రవారం నిర్వహించిన ఈ వేలంలో కోకాపేట నియోపోలీస్ భూములు రికార్డు స్థాయి ధర పలికాయి. రెండో విడత వేలంలో ఎకరాకు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా.. 151 కోట్ల రూపాయలు

మిగతా 2లో..

## పంచాయితీ ఎన్నికలపై

# సీఎం ఫోకస్

### 1నుంచి రేవంత్ జిల్లాల పర్యటన

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:**

పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో సిఎం మరోమారు జిల్లాల్లో పర్యటించి పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రచారం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో జిల్లాల పర్యటనకు సీఎం రేవంత్ సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసింది. మొత్తం ఆరు రోజుల పాటు సీఎం జిల్లాల టూర్ కొనసాగనుంది. ఆరు రోజులు ఆరు జిల్లాల్లో సీఎం రేవంత్ పర్యటించనున్నారు. సీఎం రేవంత్ పర్యటన షెడ్యూల్ ఇలావుంటి. డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లా మక్తల్, 2న ఖమ్మం జిల్లా కొత్తగూడెం, 3న కరీంనగర్ జిల్లా హుస్నాబాద్, 4న ఆదిలాబాద్, 5న నర్సంపేట, 6న నల్గొండ జిల్లా దేవరకొండలో పర్యటించనున్నారు. తెలంగాణలో త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. మొదటి విడత వచ్చే నెల డిసెంబర్ 11, రెండో విడత డిసెంబర్ 14, మూడో విడత డిసెంబర్ 17న ఉంటుంది. అయితే, ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేపట్టనున్నారని తెలుస్తోంది. తాజాగా, సీఎం రేవంత్ జిల్లాల పర్యటన ప్రకటనతో కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత జోష్ నెలకొంది.





## గోవాలో 77 అడుగుల శ్రీరాముడి కంచు విగ్రహం

### ప్రధాని మోడీ చేతుల మీదుగా ఆవిష్కరణ

**గోవా, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** దక్షిణ గోవా కనకోన పట్టణంలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ పార్టగాలి జీవోత్తం మఠం లో ఏర్పాటు చేసిన 77 అడుగుల ఎత్తైన శ్రీరాముని కంచు విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆవిష్కరించారు.

మిగతా 2లో..




## అమరావతి పునర్నిర్మాణం సంతోషదాయకం

అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం

రాజధాని నిర్మించిడం మూమూలు విషయం కాదు

రాజద్యానిలో బ్యాంకులన్నీ ఒకేచోటకు రావడం సంతోషం

రైతులకు అండగా కార్యకలాపాలు సాగాలని ఆర్థికమంత్రి ఆకాంక్ష

అమరావతిలో పుల బ్యాంకులకు నిర్మలాసీతారామన్ శంకుస్థాపన

## కెసిఆర్ దొంగదీక్షలతో తెలంగాణ రాలే

- ఉనికి కోసం దీక్షాదివస్ పేరుతో డ్రామాలు
- సోనియా దయవల్లనే తెలంగాణ సాకారం
- ఎస్సీ,ఎస్టీ, బిసి విద్యార్థుల త్యాగాలు మరువలేనివి
- బిసి రిజర్వేషన్ల అంశం ముగియలేదు
- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన దీక్ష కారణంగానే తెలంగాణ రాలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా తీసుకున్న నిర్ణయం వల్లనే తెలంగాణ సాకారమయ్యిందన్నారు. అంతేగానీ కెసిఆర్ దొంగ దీక్షలతో కాదని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారంఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదన్నారు. దీక్ష పేరుతో కేసీఆర్ ఎనిమిది రోజులు ఫ్లూయిడ్స్

మిగతా 2లో..




## బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం

42శాతం రిజర్వేషన్ల పేరుతో మోసం

కామారెడ్డి డిక్లరేషన్ తుంగలో తొక్కిన అధికార పార్టీ

బీజేపీ ఎంపి ఈటల రాజేందర్ విమర్శ


అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు.. కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..వారి సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలకు దిక్సూచిగా మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!

దీక్ష ప్రభ

తెలుగు దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

మీకో చక్కని వేదికగా నిలుస్తోంది. ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

సంప్రదించండి

95500 21491


## యంగ్ ఇండియా స్కూల్స్ కాదు

### పురుగలన్నం లేకుండా కాపాడండి.. ఎక్స్ వేదికగా హరీష్ రావు డిమాండ్



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పుకుంటూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా నాణ్యమైన ఆహారం అందించలేని పరిస్థితి నెలకొన్నదని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పురుగులతో కూడిన అన్నం అందించిన ఘటనను గుర్తుచేస్తూ, ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు ప్రశ్నించారు. సీఎంగా, విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నిసార్లు సమీక్షలు జరిపారో, విద్యార్థులకు కల్తీ ఆహారం పెడుతున్న వారిపై ఇప్పటిదాకా ఎన్ని చర్యలు తీసుకున్నారో ప్రజలకు చెప్పాలని ఆయన

మిగతా 2లో..

# అమరావతి పునర్నిర్మాణం సంతోషదాయకం

**అమరావతి, దీక్షప్రభ:** రాజధానిలో 25 బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, నారాయణ హాజరయ్యారు. రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సాతీరామన్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రీస్టార్ట్ చేయటం సంతోషం. దేశంలో ఒక కొత్త రాజధాని నగరం నిర్మించటం సామాన్యమైన విషయం కాదు. నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీ కూడా సహకరిస్తున్నారు. అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం లాంటింది. ఇంత పెద్ద నగరానికి ఆర్థికంగా భరోసా ఉండాలన్న నిర్ణయంతోనే ఇవాళ పీఎస్‌యూ సంస్థలు ప్రధాన కార్యాలయాలు వస్తున్నాయి. 5 ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా సంస్థలు ఇక్కడ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఫ్లై÷నాన్షియల్ డిస్టిక్ట్ లో ఒకే చోట బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు ఉండటం అభినందనీయం అని నిర్మల అన్నారు.రాజధాని నిర్మాణంలో రైతుల త్యాగాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు. బ్యాంకులన్నీ రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవటం బాధ్యత. బ్యాంకులు కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడానికే పరిమితం కావొద్దు. దానిని మించి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని సూచించారు. 25 కోట్ల మందిని ఇప్పటి వరకూ దేశంలో దారిద్య్రరేఖ నుంచి బయటకు వచ్చారు. ధ్యతరగతి ఆస్పిరేషన్స్ కూడా పెద్ద ఎత్తున పెరుగుతున్నాయి.రైతులు దేశానికి పౌష్టికాహారం అందిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి అరటి, తమిళనాడు నుంచి కొబ్బరి ఢిల్లీ , ముంబై లాంటి ప్రాంతాలకు రైళ్లలో తరలుతున్నాయి. అలాగే ఇతర పంటలకూ ఈ తరహా మార్కెటింగ్ సౌలభ్యాలు ఉంటే వారికి ఆర్థిక ప్రయోజనాలు



అందుతాయన్నారు. రాయలసీమలో ఉన్న 9 జిల్లాల నుంచి ఉద్యాన ఉత్పత్తులు ఇతర రాష్ట్రాల మార్కెట్ లకు తరలించడానికి బ్యాంకులు సహకరించాలి.కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల రుణం ద్వారా ఇది సరిపోదు. ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ లాంటి పరిశ్రమల్ని కూడా ప్రోత్సహించాలని గుర్తుంచుకోండి. భవిష్యత్ ఆలోచనలు, సమీకృత ఐడియాలను బ్యాంకులు కలిగి ఉండాలి.గతంలో మహిళల్ని బీమా ఏజెంటుగా మార్చేందుకు మహిళా సఖి పేరిట కార్యక్రమం ప్రారంభిస్తే అద్భుత ప్రయోజనాలు వచ్చాయి.ఎప్పుడు ఆంధప్రదేశ్ గురించి మాట్లాడినా ప్రధాని మోదీ తక్షణం అమోదిస్తారు. విభజన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొన్న ఆంధప్రదేశ్‌కు పూర్తిగా సహకరించాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, ఏఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ఏఐ శిక్షణ పొందేలా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. కేవలం ఐటీ గురించే కాదు ఆస్ట్రో ఫిజిక్స్ గురించి కూడా కేంద్రం ఆలోచిస్తోంది.. ఏపీ ప్రభుత్వంతో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థ ఇవాళ ఒప్పందం చేసుకోవటం సంతోషకరం. ఏడాదిన్నరలో ఏపీ ఫ్యూచరిస్టిక్ కేపిటల్ నగరం అవుతుంది. అమరాతిలో కాస్మోస్ ఎ÷-లానెటోరియం నిర్మించాలని కోరుతున్నా. ఆచార్య నాగార్జునుడు లాంటి శాస్త్రీయ పరిశోధకులు నివసించిన ప్రాంతం ఇదని గుర్తు చేశారు.రేర్ ఎర్త్ మినరల్స్ పై కూడా కేంద్రం ఓ కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ రంగంలో కూడా ఏపీ పనిచేయాలని కోరుతున్నానని ఆమె అన్నారు.

## కో..అంటే కోకాపేట ..కోట్లల్లో ఎకరం..

(మొదటిపేజీ తరువాయి)

పలికి హెచ్ఎండిఎకు కోట్లు కురిపించాయి. రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం కోకాపేటలో భూములు.. కో అంటే కోట్లు పలుకుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్‌లో నిర్వహించిన ఈ-వేలంలో ఎకరం రూ.151.25 కోట్ల రికార్డు ధర పలికింది. నియోపోలిస్‌లోని ప్లాట్ నంబర్ 15, 16లోని 9.06 ఎకరాలను ప్రభుత్వం వేలం వేయగా.. రూ.1,353 కోట్లు ఆదాయం లభించింది. హైదరాబాద్ కోకాపేట్ లో ఉన్న భూముల రెండో విడత ఈ-వేలం శుక్రవారం ముగిసింది. నియోపోలిస్ దగ్గర ఉన్న ప్లాట్ నెంబర్ 15 లో ఎకరానికి 151 కోట్ల 25 లక్షలు పలికిన ఎకరం ధర పలికి రికార్డు సృష్టించింది. అదే విధంగా ప్లాట్ నెంబర్ 16 లో ఎకరం ధర 147 కోట్ల 75 లక్షలు పలికింది.రెండో విడత వేలంలో భాగంగా 9.06 ఎకరాల భూమిని వేలం వేసిన ఊఓఆం .. 1,3 కోట్ల 52 లక్షల ఆదాయాన్ని పొందింది. ఎ÷-లాట్ నెంబర్ 15 లో 4.03 ఎకరాలకు గాను 609 కోట్ల 55 లక్షలు పొందినట్లు ఊఓఆం అధికారులు తెలిపారు. అదే విధంగా ఎ÷-లాట్ నెంబర్ 16 లో 5.03 ఎకరాలకు గాను 743 కోట్లు పొందినట్లు పేర్కొన్నారు. నవంబర్ 25న జరిగిన మొదటి విడత వేలంలో రికార్డు స్థాయిలో ఎకరానికి 137.25 కోట్లు పలికిన సంగతి తెలిసిందే.. కోకాపేట నియోపోలిస్ లో 29 ఎకరాలతో పాటు మూసాపేట దగ్గర ఉన్న 16 ఎకరాల భూములకు వేలం వేసేందుకు సిద్ధమైంది హెచ్ఎండీఏ.డిసెంబర్ 3, 5 తేదీల్లో మిగతా ఎ÷-లాట్లకు ఈ వేలం జరగనుంది. కోకాపేట్ నియోపోలీస్ ప్లాట్లకు ఎకరానికి 99 కోట్లు, కోకాపేట గోల్డెన్ మైల్ ప్లాట్లకు 70 కోట్లు, మూసాపేట్ ప్లాట్ల కు 75 కోట్ల చొప్పున ప్రారంభ ధరను నిర్ణయించింది హెచ్ఎండీఏ. కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్‌లో ప్లాట్లను కొనుగోలు చేసే వారికి ఆకాశమే హద్దుగా ఎన్ని ఫ్లోర్లయినా నిర్మించుకునేందుకు అనుమతులు ఇస్తారు. ఈ లేఅవుట్‌లో అత్యాధునిక సదుపాయాలతో అభివృద్ధి చేశారు. దాదాపు 300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు.40 ఎకరాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించారు. ఇందులో సైక్లింగ్ ట్రాక్స్, 45 మీ. వెడల్పైన రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ సదుపాయాలను కల్పించారు. అలాగే కమర్షియల్, రెసిడెన్సీ, ఎంటర్‌టైన్‌మెంట్‌ల అవసరాలకు భవనాలు నిర్మించుకునేందుకు అనుమతించనున్నారు.

## గోవాలో 77 అడుగుల శ్రీరాముడి కంచు విగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

మఠం 550వ వార్షికోత్సవం సందర్భంగా ఈ విగ్రహావిష్కరణ జరిగింది. సాధువులు, సంతులతో తనకున్న ఆధాత్మిత అనుబంధాన్ని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ప్రజలు తమ సంస్కృతితో మమేకమయ్యేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. మఠం 550వ వార్షికోత్సవంపై ఆర్గనైజేషన్ కమిటీ జాయింట్ కన్వీనర్ ఎస్ ముకుంద్ కామత్ మాట్లాడుతూ, 15,000 మంది ఈ ఈవెంట్‌లో పాల్గొంటున్నారని చెప్పారు. శంకర్ మహదేవన్, అనూప్ జలోటా తదితర ప్రముఖ కళాకారులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. శ్రీ సంస్థాన్ గోకర్ణ పార్టగాలి జీవోత్తం మఠం తొలి సారస్వత బ్రాహ్మిణ్ వైష్ణవ మఠమని పీఎంఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. దక్షిణ గోవాలోని పార్టగాలిలో మఠం ప్రధాన కార్యాలయం ఉంది. 13వ శతాబ్దంలో జగద్గురు మధ్వాచార్యులు స్థాపించిన ద్వైత సిద్ధాంతాన్ని ఈ మఠం అనుసరిస్తుందని పేర్కొంది.

## యంగ్ ఇండియా స్కూల్స్ కాదు..

(మొదటిపేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామని అన్న మాటలు ఎక్కడికి పోయాయి? మీ మాటలకు విలువ లేదు, ఆచరణలో దిక్కులేదని హరీష్ రావు విమర్శించారు. పాఠశాలల్లో ఆహార నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేస్తూ, బడిలో చదువుకోవాల్సిన విద్యార్థులే రోడ్ల మీదకు వచ్చి 'పురుగులన్నం మాకు వద్దు' అని నిలదీస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రెండు సంవత్సరాలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్కాంలతోనే నిండిపోయిందని, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టలేదని హరీష్ రావు ఆరోపించారు. కొమరం భీం ఆసిఫాబాద్ ఘటనపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## కెసిఆర్ దొంగదీక్షలతో తెలంగాణ రాలే

(మొదటిపేజీ తరువాయి)

తీసుకున్నారని.. దీక్ష పేరుతో కేసీఆర్ నాటకం చేశారని ఆరోపించారు. కేసీఆర్ దీక్ష చేసిన సమయంలో డాక్టర్స్ ఇచ్చిన రిపోర్టులను కేటీఆర్‌కు పంపుతామని పీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ దీక్షతో తెలంగాణకు వచ్చింది ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయింది ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలని తెలిపారు. కేసీఆర్ దీక్ష విరమిస్తే విద్యార్థులు పోరాటాన్ని కొనసాగించారని అప్పటి సంగతులను గుర్తుచేశారు. విద్యార్థుల ఆవేదన చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని తెలిపారు. కిరోసిన్ పోసుకున్న హరీష్ రావుకి అగ్గిపెట్టె దొరకలేదా అని ప్రశ్నించారు. ఫ్లూయిడ్స్ తీసుకుని ఐరోమ్ షర్మిల 16 ఏండ్లు దీక్ష చేశారన్నారు. ఉనికి కోల్పోయిన బీఆర్ఎస్ కోట్లాది రూపాయలతో దీక్షా దివాస్ చేస్తోందని విమర్శించారు. తెలంగాణ కోసం దీక్ష చేసినట్లు కేసీఆర్ నాటకం ఆడారని.. ఇప్పుడు దీక్షా దివాస్ పేరుతో మళ్ళీ సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీక్షా దివాస్‌ను పక్కన పెట్టి సోనియా గాంధీకి పాలాభిషేకాలు చేయాలని హితవుపలికారు. తెలంగాణలో కేసీఆర్, ఆయన పార్టీకి నూకలు చెల్లిపోయాయని భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయమని కేసీఆర్‌కు అర్థమైందని.. అందుకే ఆయన బయటకు రావడం లేదంటూ కామెంట్స్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై మహేష్ గౌడ్ స్పందిస్తూ.. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కోర్టుకు వెళ్తామన్నారు. ఇంద్రా సహానీ, కృష్ణమూర్తి కేసులను ఛాలెంజ్ చేస్తామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశం ముగిసిపోలేదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పెంపు కోసం బీజేపీ అడ్డు పడుతోందని ఆరోపించారు. ఈ విషయంపై బీసీ నాయకులు.. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ఇండ్లకు వెళ్ళి ప్రశ్నించాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడాలని ఎంపీలకు విన్నవించినట్లు తెలిపారు. హిడ్మా, గణపతి ప్రజాసేవ కోసం త్యాగం చేశాని పీసీసీ చీఫ్ అన్నారు. లొంగిపోదామని వచ్చే మావోయిస్టులకు అవకాశం ఇవ్వాలన్నారు. లొంగిపోదాం అనుకునే మావోయిస్టులు తెలంగాణకు రావచ్చని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ వాళ్లు మతం పేరుతో విషం నింపుతున్నారని మండిపడ్డారు. మతాల పేరుతో చిచ్చు పెట్టినన్ని రోజులు ఇండియా ముందుకు పోదని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణ ఈగిల్ భారీ ఆపరేషన్

### డ్రగ్స్ ముఠాలో 2వేలమంది పెడ్లర్లు

### 50మంది నైజీరియన్ల అరెస్‌తో కదులుతున్న డొంక

**హైదరాబాద్, దీక్షప్రభ:** డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు ఈగల్ టీమ్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో తెలంగాణ ఈగల్ టీమ్, ఎన్‌సీబీ, ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు సంయుక్తంగా జరిపిన ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. న్యూఢిల్లీలోని 20 ప్రాంతాల్లో.. గడువు తీరిన 50 మందికిపైగా నైజీరియన్లు ఉంటున్నట్లు గుర్తించింది. వారిని ఈ టీమ్ అదుపులోకి తీసుకుంది. నోయిడా, గ్వాలియర్, విశాఖపట్నం తదితర నగరాల్లో ఈ డ్రగ్స్‌తో సంబంధాలు ఉన్న కీలక నిందితులను అరెస్ట్ చేసింది. నాలుగు ప్రాంతాల్లో 5,340 ఎక్స్ సిటీ మాత్రలు, 250 గ్రాముల కొకైన్, 109 గ్రాముల హెరాయిన్, 250 గ్రాముల మెథాంఫెటమైన్‌ను సీజ్ చేసింది. ఢిల్లీలోని 59 మ్యూల్ ఖాతాలతోపాటు 16 డ్రగ్స్ కేంద్రాలను గుర్తించింది. ఇక నైజీరియాకు చెందిన 107 బ్యాంకు ఖాతాలు ఈగల్ టీమ్ స్తంభింప జేసింది. మల్నాడు రెస్టారెంట్, మహీంద్రా యూనివర్సిటీ కేసులో నైజీరియన్ నిక్‌ను అరెస్ట్ చేసింది. దేశవ్యాప్తంగా ఈ ముఠాతో దాదాపు 2 వేలకు పైగా డ్రగ్స్ వినియోగదారులు,పెడ్లర్లు ఉన్నట్లు ఈగల్ టీం గుర్తించింది. ఢిల్లీ నుంచి డ్రగ్స్ పార్శిళ్లు.. బూట్లు, దుస్తులు, కాస్మోటిక్ వస్తువులు, చెప్పులు మధ్యలో డ్రగ్స్ పెట్టి కొరియర్ ద్వారా సప్లై చేసినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడైంది. శ్రీ మారుతి కొరియర్స్, డీటీడీసీ, ప్రొఫెషనల్ కొరియర్స్, షిప్ రాకెట్, ఇండియా పోస్ట్, ఢిల్లీ వేరీ, బ్లూ డార్ట్, ట్రాక్ ఆన్ తదితర కొరియర్స్ నెట్‌వర్క్‌ను ఈ నైజీరియన్ ముఠా ఉపయోగించినట్లు ఈ కేసు విచారణలో బహిర్గతమైంది. రికొద్ది రోజుల్లో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో డ్రగ్స్ కంట్రోల్‌కు ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్ చేపట్టింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ డ్రగ్స్ ఆపరేషన్‌ను ఛేదించింది. ఢిల్లీలో అరెస్ట్ చేసిన 50 మందిని హైదరాబాద్‌కు తరలించేందుకు ఈ టీమ్ ఇప్పటికే చర్యలు చేపట్టింది. వీరిని హైదరాబాద్‌కు తరలించిన తర్వాత కోర్టులో హాజరుపరచనుంది. అనంతరం వీరిని మరింత లోతుగా విచారణ జరపనుందని తెలుస్తోంది. ఈ విచారణలో మరిన్నీ కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని ఈగల్ టీమ్ భావిస్తోంది. ఈ విచారణలో వీరు చెప్పే కీలక ఆధారాలతో మరిన్ని అరెస్ట్‌లు జరిగే అవకాశం ఉందని సమాచారం.

## బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం

**హనుమకొండ, దీక్షప్రభ:** బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపి ఈటల రాజేందర్ విమర్శించారు. ఓట్ల కోసం ఆ పార్టీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్లపై వెనక్కి తగ్గినందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన డిమాండ్ చేశారు. తమకు అన్యాయం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీలు కత్తులు నూరుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పూర్తి వ్యతిరేకత ఉందని.. ఇక, భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు గెలిచే అవకాశమే లేదని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నాయని చెప్పారు. గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి జరగాలంటే భాజపాతోనే సాధ్యం. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం సరిగా చేయలేదు. కుల ధ్రువీకరణ పత్రం కోసం సర్వర్లు పని చేయక అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను కాంగ్రెస్ తుంగలో తొక్కింది. బీసీ రిజర్వేషన్లపై డ్రామాలాడింది. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎంపీ ఈటల తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులకు గుర్తులు ఉండవని.. గెలిచిన వారిని కాంగ్రెస్ నుంచి గెలిచారని చెప్పుకుందామని భావిస్తున్నారేమో అంటూ సందేహం వ్యక్తం చేశారు. కానీ కాంగ్రెస్ చేసిన మోసానికి బీసీలు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని...హామీ ఇచ్చేటప్పుడు తెలియదా? అంటూ అధికార పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. బీసీల జనాభా ఎంతో తేల్చకుండా రిజర్వేషన్లు ఎలా చేస్తారంటూ కాంగ్రెస్ సర్కారును ఆయన సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నాడు బీఆర్ఎస్ భూములు లాక్కున్నట్టే నేడు కాంగ్రెస్ పార్టీ లాక్కుట్టుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ భూ కుంభకోణాల కు హద్దు లేదు.. దీనికి మూల్యం చెల్లించక తప్పదంటూ ఎంపీ ఈటల హెచ్చరించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోనే అధిక భూములు లాక్కుంటున్నారంటూ సోదాహరణగా వివరించారు. భూముల కోసమే జీహెచ్ఎంసీ పరిధి విస్తరించినట్లు అయితే.. దాని కంటే దరిద్రం ఇంకోటి లేదని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## దుబాయ్ తేజస్ ఘటన దురదృష్టకరం

**బెంగళూరు:** దుబాయ్ ఎయిర్ షో చివరి రోజున భారత యుద్ధ విమానం తేజస్ కూలిపోవడాన్ని దురదృష్టకర సంఘటనగా హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డీకే సునీల్ అభివర్ణించారు. ఈ సంఘటన తేజస్ కార్యక్రమం భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపదని ఆయన స్పష్టం చేశారు. తాజాగా నిర్వహించిన జాతీయ భద్రతా సదస్సులో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డీకే సునీల్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తేజస్ యుద్ధ విమానంలో ఎటువంటి లోపాలు లేవని ఆయన వెల్లడించారు.జాతీయ భద్రతా సదస్సులో ఆయన మాట్లాడుతూ.. తేజస్‌లో ఎటువంటి సమస్యలు లేవు. ఈ వేదిక నుంచి, ఇది అద్భుతమైన యుద్ధ విమానం అని నేను ప్రకటిస్తున్నాను. ఇది పూర్తిగా సురక్షితమైనది. ఇది ప్రపంచంలోనే అత్యుత్తమ భద్రతా రికార్డును కలిగి ఉందని ఆయన వెల్లడించారు. దుబాయ్‌లో తేజస్ విమానం కూలిపోవడం దురదృష్టకరమని, ఈ ప్రమాదం తేజస్ భవిష్యత్తుపై ఎటువంటి ప్రభావం చూపదని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. తేజస్ యుద్ధ విమానం విదేశీ గడ్డపై కూలిపోవడం ఇదే తొలిసారి. అయితే ఈ ÷టైర్ జెట్ ఇప్పటి వరకు రెండుసార్లు మాత్రమే కూలిపోయింది.ఒక దేశం ముందుకు సాగుతూ.. దాని సొంత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించినప్పుడు, అది అనేక దశలను దాటవలసి ఉంటుందని ఆయన అన్నారు. నేడు మేము ఈ 4.5-తరం విమానాన్ని కొత్త సామర్థ్యాలతో అభివృద్ధి చేసామని, ఇది భారీ విజయం అని వెల్లడించారు. ప్రస్తుతం మా దగ్గర 180 తేజస్ విమానాలు ఉన్నాయి, భవిష్యత్తులో ఈ సంఖ్య పెరుగుతుంది. ఈ విమానానికి ప్రపంచ వ్యాప్తంగా రక్షణ రంగంలో పెద్ద ఎగుమతి మార్కెట్ కూడా ఉంటుందని ఆయన అన్నారు. భవిష్యత్తు ఆర్డర్ల గురించి ఆయన మాట్లాడుతూ.. అన్‌మ్యాన్డ్ కంబాట్ ఏరియల్ వెహికల్ త్వరలో పూర్తవుతుందని అన్నారు.

# ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పనితీరు అద్భుతం

- మోడీ అండతో అమరావతి పునర్నిర్మాణం
- గత పాలకుల విధ్వంసంతో ఆగిపోయిన రాజధాని
- బ్యాంకింగ్ రంగ సంస్థల రాకతో ఆర్థిక పరిపుష్టి
- వేలాదిమందికి ఉద్యోగావకాశాలకు ఆస్కారం
- రాయలసీమకు వృధాజలాలలు తరలిస్తాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి




**అమరావతి:** గత పాలకుల విధ్వంసంతో ఆగిపోయిన అమరావతి రాజధాని పనుల్ని ప్రధాని మోదీ పునఃప్రారంభించారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాజధాని నిర్మాణానికి 34 వేల ఎకరాలను త్యాగం చేసిన రైతులకు ధన్యవాదాలు. ప్రపంచంలో స్ఫూర్తిదాయకమైన ల్యాండ్ పూలింగ్ విధానంలో భూముల పొందిన ప్రాంతం అమరావతి అని గుర్తు చేశారు. రూ.15 వేల కోట్లను రాజధాని పునర్నిర్మాణానికి కేటాయించారు. రూ.1,334 కోట్లతో బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేయడం సంతోషదాయకం. బ్యాంకులు, బీమా కంపెనీల ఏర్పాటుతో 6,556 మందికి ఉద్యోగాలు కూడా వస్తాయన్నారు. ఫైనాన్షియల్ డిస్టిక్ట్ పేరిట బ్యాంకులు, ఆర్థిక సంస్థల కోసం అమరావతిలో స్థలం కేటాయించాం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసీ, కెనరాబ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐడీబీఐ, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ఆప్కాబ్, నాబార్డ్, న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ లు వచ్చాయని అన్నారు. సంస్థలన్నీ తమ ప్రధాన కార్యాలయాలను అద్భుతంగా నిర్మించాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ప్రతీ ఇంట్లో మహిళలే ఆర్థిక మంత్రులు. మన దేశానికి కూడా మహిళా ఆర్థిక మంత్రే ఉన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడంలో ఆమె అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నారు. దేశాన్ని ప్రధాన మంత్రి అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తుంటే...ఆర్థికమంత్రి ఆదేస్థాయిలో సహకరిస్తున్నారు. జీఎస్టీ సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థ పెరగటంతో పాటు సామాన్యులకూ లబ్ది కలిగిందని బాబు అన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ సంస్థ ఓ కాస్మోస్ ప్లానెటోరియం నిర్మాణానికి ఒప్పందం జరిగింది. ప్లానెటోరియం ఏర్పాటు చేసేందుకు అమరావతిలో స్థలం కూడా కేటాయించాం. ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థ, గతంలో విభజన వల్ల జరిగిన నష్టాల నుంచి ఇప్పుడే గాడిన పడుతున్నాం. ఇంకా ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి సాధించగలం అన్న విశ్వాసం మాకు ఉంది. త్వరలోనే సీడ్ యాక్సెస్ రహదారి కూడా పూర్తి అవుతుంది. 2028 కల్లా నిర్మాణాలు పూర్తి అవుతాయి. 7 జాతీయ రహదారులు, రైల్వేలైన్లు అమరావతికి కనెక్టు అవుతాయి. అమరావతి పూర్తిగా గ్రీన్, బ్లూ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. భారతదేశం గర్వపడేలా అమరావతిని నిర్మాణం చేస్తాం. విట్,ఎస్ఆర్ఎం, బిట్స్ పిలానీ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు అమరావతికి వచ్చాయి. క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటర్ కూడా ఏర్పాటు చేయబోతున్నాం. ఫైనాన్షియల్ డిస్టిక్ట్ ద్వారా ఆర్థిక లావాదేవీలు పెద్ద ఎత్తున జరిగేలా ప్రణాళిక చేశాం. 2047కి భారత్ అగ్రస్థానంలో ఉంటుంది. అందులో ఏపీది కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఆశ వదులుకున్న పోలవరాన్ని మళ్లీ రీస్ట్రక్చర్ చేసేందుకు కేంద్రం సహకరించింది. రూ.400 కోట్లతో కట్టిన డయాఫ్రాం వాల్ ధ్వంసం అయితే మళ్లీ రూ.1,000 కోట్లు ఇచ్చి డయాఫ్రాం వాల్ నిర్మాణం చేసేందుకు నిధులిచ్చారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. అలాగే 2028 నాటికి కూడా అమరావతి నిర్మాణాలు పూర్తి అవుతాయి. పరిశ్రమలు రాకుండా పారిపోయిన ఏపీకి మళ్లీ కూటమిపై భరోసాతో పెట్టుబడులు వస్తున్నాయి. రూ.1.37లక్షల కోట్ల పెట్టుబడులతో గూగుల్ విశాఖకు వస్తోంది. గోదావరి, కృష్ణా నదుల నుంచి వేల టీఎంసీల నీళ్లు సముద్రంలో వృధాగా కలుస్తున్నాయి.పోలవరం నుంచి నల్లమల సాగర్ లింక్ ద్వారా నీళ్లు తీసుకెళ్తే రాయలసీమ సస్యశ్యామలం అవుతుంది. సముద్రంలోకి వెళ్లే మిగులు జలాలు వాడుకుని దేశసంపద పెంచేలా రాయలసీమకు నీళ్లు పారించాలని భావిస్తున్నాం అని వివరించారు. ఈ ప్రాజెక్టుకు నిధులు ఇచ్చి ఆదుకోవాలని ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దటంలో ఈ నీరు కీలకం అవుతుంది. ఆ ప్రాంతం అభివృద్ధి అవుతుంది. పూర్వోదయ ప్రాజెక్టు కింద ఉదారంగా నిధులు ఇస్తే రాయలసీమ, ఉత్తరాంధ్ర, మిగిలిన ప్రాంతాలు అభివృద్ధి అవుతాయి. కేంద్ర సహకారం వల్ల చాలా వరకూ రాష్ట్రం రికవర్ అవుతోంది. నిలదొక్కుకుని దేశప్రగతికి, సంపదకు బ్యాక్ బోన్ గా ఏపీ నిలబడుతుందని హామీ ఇస్తున్నాను. కేంద్ర సహకారంతో అమరావతి అన్‌స్టాపబుల్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వీ-హబ్‌ను సందర్శించిన గీతం విద్యార్థులు

**ఆవిష్కరణ-ఆధారిత పర్యావరణ వ్యవస్థ ప్రత్యక్ష పరిశీలన**





**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని విద్యార్థులు శుక్రవారం వీ-హబ్ ను సందర్శించారు. మహిళా వ్యవస్థాపకుల కోసం మనదేశంలో మొట్టమొదటి రాష్ట్ర నేతృత్వంలోని ఇంక్యుబేటర్ అయిన వీ-హబ్ ను పారిశ్రామిక సందర్శనలో భాగంగా,విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించి, పలు విలువైన విషయాలను ఆకలింపు చేసుకున్నారు. గీతంలోని వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ (వీడీసీ), మహిళా సాధికారత విభాగం సంయుక్త సహకారంతో ఈ పర్యటనను నిర్వహించారు. వ్యవస్థపకుల క్లబ్ (ఈ-క్లబ్), మహిళా నాయకుల ఫోరమ్ సహకారంతో ఈనెల 24న బూట్ క్యాంప్ నిర్వహించారు. దానికి కొనసాగింపుగానే ఈ పర్యటనను ఏర్పాటు చేశారు. వీ-హబ్ యొక్క ఆవిష్కరణ-ఆధారిత పర్యావరణ వ్యవస్థను విద్యార్థులకు ప్రత్యక్షంగా పరిచయం కల్పించడం ఈ సందర్శన లక్ష్యం. మహిళల నేతృత్వంలోని స్టార్టప్ లకు మార్గదర్శకత్వం వహించే, ప్రోత్సహించే, సాధికారత కల్పించే కార్యక్రమాలపై విద్యార్థులు విలువైన సమాచారాన్ని పొందారు. వ్యవస్థాపక ఆలోచనలు స్కేలబుల్ వ్యాపార వెంచర్లుగా ఎలా అభివృద్ధి చెందుతాయో వారు తెలుసుకున్నారు. అక్కడి వారితో నిర్వహించిన ముఖాముఖిలో, పరిశీలన, ఊహ, సహానుభూతి నుంచి ఆవిష్కరణలు ఎలా ఉద్భవిస్తాయో గీతం విద్యార్థులు పరిశీలించారు. వీ-హబ్ లోని కార్యకలాపాలు వేగవంతమైన ఆలోచన, సమస్య గుర్తింపు, వినియోగదారు,కేంద్రీకృత పరిష్కారాల సృష్టిని ప్రోత్సహించాయి. సహకార బృందాలలో పనిచేస్తూ, విద్యార్థులు త్వరిత నమూనాలను అభివృద్ధి చేయడమే గాక, వాస్తవ-ప్రపంచ సవాళ్ల ద్వారా సృజనాత్మకత ఎలా వృద్ధి చెందుతుందో స్వయంగా పరిశీలించారు. ఈ పిచింగ్ సెషన్ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి, వారి భావ ప్రకటనా నైపుణ్యాలకు పదును పెట్టడానికి మరింత సహాయ పడింది. వృత్తిపరమైన వాతావరణంలో వ్యవస్థాపకులు ఆలోచనలను ఎలా ప్రభావితం చేస్తారో ఆచరణాత్మకంగా గ్రహించారు. ఈ విద్యార్థి ప్రతినిధి బృందానికి వీడీసీ డిప్యూటీ డైరెక్టర్ ఫక్రుద్దీన్ షేక్, వెంచర్ కోచ్ లు పార్థసారథి, వినీత్ కుమార్ నాయకత్వం వహించారు. వీ-హబ్ యొక్క ఇంక్యుబేషన్ ప్రక్రియలు, స్టార్టప్ అభివృద్ధికి అందుబాటులో ఉన్న పర్యావరణ వ్యవస్థ ద్వారా విద్యార్థులకు వారు మార్గనిర్దేశం చేశారు. ఇంక్యుబేషన్, మెంటర్ షిప్, నైపుణ్యాభివృద్ధి, మహిళా వ్యవస్థాపకులకు నిధుల లభ్యతలో వీ-హబ్ చూపెడుతున్న చొరవల గురించి విద్యార్థులు తెలుసుకున్నారు. మహిళా సాధికారత సెల్ ప్రతినిధులు డాక్టర్ ఎ.ఫణి శీతల్, డాక్టర్ దుర్గేష్ నందిని ఈ పారిశ్రామిక సందర్శనలో విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు. మొత్తంమీద, పారిశ్రామిక సందర్శన సుసంపన్నమైన, స్ఫూర్తిదాయకమైన అభ్యాస అనుభవాన్ని అందించింది. ఆవిష్కరణ, జట్టుకృషి, నాయకత్వం, సృజనాత్మకతల సమస్య పరిష్కారాన్ని పెంపొందించింది.



## బర్త్డే వేడుకల్లో టిజిఐడిసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్

**జహీరాబాద్,దీక్ష ప్రభ:** జహీరాబాద్ పట్టణంలోని మంకల్ బ్లాంకెట్ హాల్లో మీసేవ ఆపరేటర్ సునీల్, కూతురి మెదటి జన్మదినాన్ని పురస్కరించుకొని అక్షింతలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించిన తెలంగాణ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్,వారితోపాటు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాములు నేత బిజీ సందీప్, మొహమ్మద్ మోయిన్, బాల్ రెడ్డి, సుధీర్, వినయ్, శనవాస్ తదితరులు ఉన్నారు.

## మహిళా విద్యకు మార్గదర్శకుడు పూలే

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్**

**పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**



**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా చిట్కుల్ లోనీ నీలం నివాసంలో ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం కృషి చేసిన గొప్ప మహనీయుడు పూలే అని అన్నారు. మహిళా విద్య, బడుగు వర్గాల అభ్యున్నత్తి కోసం పూలే దంపతులు స్థాపించిన సత్యశోధక్ సమాజ్ వల్ల సమాజంలో ఉన్న అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు కారణమైంది అన్నారు. ఆయన చూపిన బాట సమాజనికి అనుసరణీయం అని నీలం మధు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అజ్జు, వంశీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్లాస్పూర్ సర్పంచ్‌గా ఉదయ్ కుమార్ నామినేషన్

**కోటగిరి,దీక్ష ప్రభ:** కోటగిరి మండలం, ఎక్లస్పూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి స్థానిక యువ నేత పడగల ఉదయ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతానని ఆయన ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు.గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారం, విద్యా, వైద్య రంగాల బలోపేతం, పేదలకు ప్రభుత్వ పథకాల్ని పారదర్శకంగా అందించడం తన ప్రధాన కర్తవ్యమని ఉదయ్ కుమార్ తెలిపారు. గ్రామ ప్రజల ఆశీసులతో ప్రజాసేవకు తనను అంకితం చేసుకుంటానని, సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. నామినేషన్ దాఖలు సందర్భంగా ప్రజల మద్దతుతో ఎక్లస్పూర్‌ను ఆదర్శ గ్రామంగా మలచడం తన లక్ష్యమని ఉదయ్ కుమార్ పేర్కొన్నారు.



## ఎమ్మెల్యే జీఎంఆర్ అధ్వర్యంలో.. కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



- భక్తజన సంద్రంతో, అయ్యప్ప శరణుఘోషతో మారుమోగిన జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్
- భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు
- భక్త సంద్రంలో ముంచిన భజన గీతాలహరి

**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** స్వామియే శరణమయ్యప్ప.. హరి హరి వాసనే..శరణమయ్యప్ప అంటూ వేలాదిమంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో పటాన్ చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ మార్మోగింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పటాన్ చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు.అధ్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా,దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు. శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వచ్చిన ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్విరామంగా కొనసాగాయి. ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వంగా సుందరంగా రంగురంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం,నెయ్యాభిషేకం



నిర్వహించారు. పదునెట్టంబడిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వాముల పెటతుల్లి భక్తులను ఆకట్టుకుంది.అనంతరం పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు. సుమారు 10 వేల మంది భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పట్టభద్రుల శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి,దుబ్బాక శాసనసభ్యులు ప్రభాకర్ రెడ్డి, శాసనమండలి మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి,గూడెం కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు, ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు,భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా జరగాలి



**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**పెద్దేముల్,దీక్ష ప్రభ:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ వికారాబాద్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. తాండూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలైన పెద్దేముల్, తాండూర్, యాలాల్, బషీరాబాద్, స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్, కందనెల్లి, మనసాన్ పల్లి లో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. నామపత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్,వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా..? అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని,



నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు.కార్యక్రమంలో ఎంపీడీఓ రతన్ సింగ్,పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయాలను సాధిద్దాం

**బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడు**

**విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే గిత్త జయ సూర్య**



**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నందికొట్కూరు పట్టణం మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యేఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక విప్లవకారుడు, కుల వివక్షత,అంటరానితనం పై పోరాటం చేసి వెనుకబడిన బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడు, మహిళలకు విద్యా అవకాశం కల్పించి సమాజంలోని అసమానతల పైన ఉద్యమించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు చింతకుంట కురుమూర్తి, పోలూరి శ్రీనివాసులు,భాస్కర్ రెడ్డి,లాయర్ జాకీర్ హుస్సేన్, గోవిందు బ్రహ్మయ్య ఆచారి ఆర్ట్ శీను మద్దిలేటి స్వాములు బలరాముడు నాగరాజు నాగశేషులు కృష్ణమూర్తి నారాయణ శ్రీకాంత్ వనజ అనురాధ కృష్ణమూర్తి ఆయిల్ రవి సురేంద్ర శ్రీకాంత్ శ్రీను కాజా హుస్సేన్ లింగమయ్య గిరి కళాకారు నిమ్మకాయల మోహన్ చిన్న రాజు,వెంకటేశ్వర్లు,టిడిపి జనసేన బిజెపి నాయకులు ప్రభుత్వాధికారులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోనమెత్తిన బర్దిపూర్..!

**వైభవంగా బోనాల వేడుకలు.. దత్తగిరిలో ప్రారంభమైన ఉత్సవాలు**







**జహీరాబాద్,దీక్ష ప్రభ:** తెలంగాణ సంస్కృతి-సాంప్రదాయాలలో గ్రామదేవతలకు సమర్పించే బోనాలు దైవభక్తికి ప్రతీకగా నిలుస్తాయని బర్దిపూర్ దత్తగిరి మహరాజ్ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శికామణి అవధూత గిరి మహారాజ్,డాక్టర్.సిద్ధేశ్వరానందగిరి పేర్కొన్నారు.శుక్రవారం బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో వెలసిన మహిమాన్విత రేణుకా మాత అమ్మవారి ఆలయంలో శుక్రవారం రాత్రి భక్తిశ్రద్ధల మధ్య బోనాల నైవేద్యాలు సమర్పిస్తూ గ్రామం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. మహిళలు మంగళవాద్యాల నడుమ గ్రామం నుంచి భారీ ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి నైవేద్య బోనాలను నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. మాతృశ్రీ అనసూయ మాత ఆధ్వర్యంలో జరిగిన బోనాల వేడుకలు భక్తులను భక్తిరసంలో ముంచెత్తాయి. అమ్మవారికి వడి బియ్యం సమర్పణ, పవిత్ర జలాలతో అభిషేకాలు, హారతులు, భజనలు,గ్రామస్థులు తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ రమేష్ పాటిల్, సభ్యులు కోట శ్రీనివాస్,నాగన్న పాటిల్, బి.కృష్ణ,కోట ఆశన్న, బసవరాజ్ పాటిల్,కాశీనాథ్ పాటి,వడ్ల సంగమేశ్వర్,బోయిని ఎల్లన్న తదితర భక్తులు పాల్గొని వేడుకకు మరింత శోభ చేకూర్చారు.



# వసతిగృహాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఇవ్వాలి

- హాస్టల్ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి
- వసతిగృహాలలో ఎటువంటి సంఘటనలు జరిగినా కఠిన చర్యలు
- కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా






**నంద్యాల,దీక్ష ప్రభ:** వసతిగృహాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సోషల్ వెల్ఫేర్ అధికారులకు సూచించారు శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా వసతి గృహాలలో వసతుల కల్పనపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియామాట్లాడుతూ..జిల్లాలోని అన్ని వసతి గృహాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులను వార్డెన్ లు తమ కన్నబిడ్డల్లా చూసుకోవాలని ఎటువంటి సంఘటనలు జరిగినా వసతి గృహాల సంక్షేమ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లాలోని వసతి గృహాలకు 28 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లు మంజూరయ్యాయని ఇవన్నీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇంకా పాఠశాలలలో,వసతి గృహాలలో జరుగుతున్న భవన నిర్మాణ పనులు కాంపౌండ్ వాల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి అందుకు సంబంధించిన బిల్లులను ఆర్డబ్ల్యూఎస్ లాగిన్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఇకనుంచి హాస్టల్ లను తరచూ విజిట్ చేయడం జరుగుతుందని వసతి గృహాలలో విద్యార్థుల నుంచి ఎటువంటి అసంతృప్తి తలెత్తకుండా వార్డెన్లు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, సోషల్ వెల్ఫేర్ డిడి చింతామణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు అల్పాహారం అందించాలి

### ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి



**రామచంద్రాపురం,దీక్ష ప్రభ:** పది విద్యార్థులకు అల్పాహారం (స్నాక్స్) అందజేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ మాట్లాడుతూ..త్వరలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్షలకు ప్రభుత్వ బడుల విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు స్పెషల్ క్లాస్ కోసం సాయంత్రం విద్యార్థుల ఆకలి తీర్చేందుకు పూర్తిగా ప్రభుత్వ నిధులతోనే స్నాక్స్ ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో దాదాపు 2 లక్షల మంది ప్రభుత్వ బడుల్లో పదవ తరగతి చదువుతున్నారని తెలిపారు. ఇప్పటికే స్పెషల్ క్లాస్ కోసం గ్రామీణ విద్యార్థులు ఉదయనే ఆదరాబాదరగా బడికి వస్తుంటారని తెలిపారు. విద్యార్థులు సాయంత్రం ప్రత్యేక తరగతులకు హాజరయ్యే దూర ప్రాంత విద్యార్థులు ఆకలి %శ్రీ%తో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. దీంతో విద్యార్థులు అనారోగ్యం బారిన పడి, ఆకలితో చదువు మీద దృష్టి పెట్టలేక పోతారని పేర్కొన్నారు. గత ఏడాది మాదిరిగా ఈ సారి పదవ తరగతి చదివే విద్యార్థులకు అల్పాహారం అందించాలని కోరారు. కనీసం పేద విద్యార్థుల కోసం ప్రతి విద్యార్థికి రూ.10 కూడా ఖర్చు చేయలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. వచ్చే నెల నుంచి విద్యార్థులకు అల్పాహారం అందించాలని డిమాండ్ చేశారు. దీనితో చదువు పై పూర్తి స్థాయిలో దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని ఎమ్మెల్సీ అంజిరెడ్డి పేర్కొన్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రీవెన్స్

- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య
- మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు

**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నందికొట్కూరు నియోజవర్గం పగిడాల మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమం శుక్రవారం నందికొట్కూరు నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఎంపీడీవో సుమిత్ర, తహసిల్దార్ శివరాం ఆధ్వర్యంలో నియోజకవర్గ సమస్యలపై ప్రజా గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అని అన్నారు. గ్రీవెన్స్ కు ఎక్కువగా రెవిన్యూ పరంగా ఆస్తి వివాదాలు,డ్రైనేజ్ సక్రమంగా లేదని ,కొత్త సీసీ రోడ్లు కావాలని నూతన పెన్షన్లు ,పక్కా గృహాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్యకి పలువురు లబ్ధిదారులు అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరి సర్పంచ్ బరిలో మొహమ్మద్ సలీం



**కోటగిరి,దీక్ష ప్రభ:** కోటగిరి సర్పంచ్ బరిలో సలీం నిలువనున్నారు. సర్పంచ్ గా పోటీ చేసేందుకు ఆయన శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు డబ్బు మద్యం కు లొంగిపోకుండా నిజాయితీగా పనిచేసే నాయకుడిని సర్పంచ్ గా ఎన్నుకోవాలని కోరారు. అక్రమ మార్గంలో సర్పంచ్ గా గెలవాలని చూసేవారికి ప్రజలు బుద్ధి చెప్పాలని సూచించారు. తనను గెలిపిస్తే కోటగిరి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని,ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తానని అన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి ఘనంగా నివాళి

- కుల వివక్షను ధైర్యంగా ఎదిరించిన యోధుడు
- సమాజం మారాలంటే ముందుగా మనమే మారాలి
- మానవత్వం కోసం జీవించిన ఒక మహెూన్నత వ్యక్తి
- మహర్షి వాల్మీకి బోయ సంఘం ఏపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్
- గుజ్జుల గౌరీశ్వర నాయుడు



**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నందికొట్కూరు పట్టణంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా మహర్షి వాల్మీకి బోయ సంఘం ఏపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర నాయుడుపాల్గొన్నారు. వారితోపాటు నాయకులు, వ్యాపారవేత్తలు,సామాజిక సేవకులు కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ,"మనము స్మరించేది చరిత్రలోని ఒక మహానుభావుని కాదు%ొ% సమానత్వం, న్యాయం, మానవత్వం కోసం జీవించిన ఒక మహెూన్నత దార్శనికుడిని. కులవివక్షను ధైర్యంగా ఎదిరించిన యోధుడు పూలే అని అన్నారు. మహిళలకు విద్యా హక్కులు, వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు,ఇవి ఆయన సమాజానికి అందించిన చిరస్మరణీయ వరాలు" అని పేర్కొన్నారు. "సమాజం మారాలంటే ముందుగా మనమే మారాలి. మనసులో మానవత్వం, మన చర్యల్లో సమానత్వం, మన కళ్ళలో ధైర్యం ఉండాలి. పూలే బాటలో నడవడం అంటే మాటల్లో కాదుమన ప్రవర్తనలో చూపించాలి" అని మహానుభావులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని వారి ఆశయాలను సాధిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్వ చంద్రేష్, ప్రొప్రైటర్, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున సీడ్స్, ఉమ్మ్యమన్య మోహన్ బాబు, ప్రొప్రైటర్, జయం ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్,బోయ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ బరిలో సామాజిక సేవకుడు హకీమ్



**కోటగిరి,దీక్ష ప్రభ:** ప్రముఖ సామాజిక సేవ మూర్తి నిరుపేదల దైవం డాక్టర్ ఎం ఏ హకీమ్ సర్పంచ్ బరిలో నిలవనున్నారు. ఆయన స్వగ్రామమైన జల్లా పల్లి ఫారంలో సర్పంచ్ గా పోటీ చేసేందుకు డాక్టర్.ఎంఏ హకీమ్ నామినేషన్ దాఖలు చేశారు. ఎలాంటి రాజకీయ పదవి లేకపోయినా నిరుపేదలకు కష్టం వస్తే తాను ఉన్నానంటూ ముందుకు వచ్చి విద్య, వైద్యం, నిరుపేద ఆడపిల్లల పెళ్లిళ్లు, నిరుపేద ముస్లింలకు హజ్ యాత్రకు తీసుకువెళ్లడం, హిందువులను మహా కుంభమేళాకు పంపించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన హకీం రాజకీయంగా తన బలాన్ని ప్రదర్శించనున్నారు. ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన హకీంకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్న విషయం తెలిసిందే. జల్లపల్లి ఫారం గ్రామంలో లక్షల రూపాయల సొంత నిధులు వెచ్చించి ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకున్న హకీమ్ రుణం తీర్చుకునేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నట్లు తెలుస్తుంది. హకీం లాంటి సామాజిక సేవకుడు రాజకీయాల్లో రాణించాలని జల్లపల్లి ఫారం గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మున్సిపల్ కన్వెన్షన్ హాల్ పరిశీలన

- ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని
- అధికారులకు ఆదేశాలు
- మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి



**నందికొట్కూర్, దీక్ష ప్రభ:** నందికొట్కూరు పట్టణంలోని ఆత్మకూరు రోడ్డులో బైరెడ్డి పెట్రోల్ బంక్ సమీపంలో నిర్మించిన మున్సిపల్ కన్వెన్షన్ హాలు గత నాలుగు నెలలుగా పూర్తిగా సిద్ధంగా ఉన్నప్పటికీ ఇంకా ప్రారంభం కాని పరిస్థితి కొనసాగుతోంది అని,శుక్రవారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి కన్వెన్షన్ హాలును సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి పనులు, ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించిన చైర్మన్, త్వరితగతిన హాలు ప్రారంభం కావాల్సిన. అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ డీఈఈ నాసీర్,ఏఈ దినేష్ కుమార్‌లకు తక్షణమే ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు.

## నార్త్ ఈస్ట్ కనెక్ట్ అసోసియేషన్(ఎన్ఈసీఏ)ను ప్రారంభించిన గవర్నర్

**హైదరాబాద్, దీక్ష ప్రభ:** నార్త్ స్ట్ కనెక్ట్ అసోసియేషన్ (ఎన్ ఈ సీ ఏ)ను తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ లాంఛనంగా ప్రారంభించారు. తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్ 2025 ముగింపు ఉత్సవాల్లో భాగంగా గురువారం రాజ్‌భవన్‌లో ఈ వేడుక నిర్వహించారు. దేశం మొత్తం మీద ఈ తరహాలో కార్యక్రమాన్ని నిర్వహించడం, విజయవంతం చేయడం ఇదే తొలిసారిగా అభివర్ణిస్తున్నారు. ఈశాన్య రాష్ట్రాలు, తెలంగాణలోని పలు పరిశ్రమలకు, సంస్థలకు మధ్య ఎంఓయూలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. భిన్నత్వంలో ఏకత్వం అనే మన దేశ నినాదాన్ని ఎన్ఈసీఏ ప్రతిబింబిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. సమైక్యతే ధ్యేయంగా, అభివృద్ధి దశగా కృషి చేస్తుందన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాల విషయంలో సముచితమైన మార్పు వస్తుందన్నారు. ఈశన్య రాష్ట్రాల, తెలంగాణ ప్రజల మధ్య సమైక్యతకు ఈ పనిచేయడమే ధ్యేయమని అధ్యక్షుడు పాపారావు బియ్యాల, ఉపాధ్యక్షుడు గౌతమ్ సావంగ్ తెలిపారు. అందుకోసం తమ ప్లాట్‌ఫార్మ్ వారధిలా పనిచేస్తుందన్నారు. బాంధవ్యాలు బలోపేతం అయ్యేలా సానుకూల దృక్పథంతో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, డాక్టర్ ఎస్. సహారియా, శ్రీధర్ రెడ్డి, పాపా రావు బియ్యాల, ప్రొ. అజైలు నియుమై, గౌతమ్ సవాంగ్, స్టీఫెన్ సేన్ తదితరులు పాల్గొన్నారు.



# పటాన్ చెరులో ఘనంగా ప్రారంభమైన అంతర్ జిల్లా రాష్ట్రస్థాయి కోకో క్రీడోత్సవాలు

- లాంచనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్
- క్రీడలు,క్రీడాకారులకు సంపూర్ణ సహకారం









**పటాన్ చెరు,దీక్ష ప్రభ:** విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా సహకారం అందిస్తే భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ప్రాతినిధ్యం వహించే అవకాశాలు లభిస్తాయని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన 44వ తెలంగాణ అండర్ 14 ఖో ఖో బాల, బాలికల అంతర్ జిల్లాల చాంపియన్షిప్%-%2025 పోటీలను టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి,కోకో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జంగా రాఘవ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థి విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ..పటాన్ చెరు నియోజకవర్గ కేంద్రాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విద్యార్థులకు క్రీడల పై ఆసక్తి పెంపొందించేలా నిరంతరం ఉచిత శిక్షణ, క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీలకు సైతం అతిథ్యం అందించబోతున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు జరగనున్న క్రీడోత్సవాలకు సంపూర్ణ సహకారం అందిస్తూ అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొనే విధంగా క్రీడాకారుల శిక్షణ అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, సీఐ వినాయక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్,కోకో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి కిషన్,కార్యదర్శి శ్రీకాంత్, మైత్రి క్రికెట్ల అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ఎస్ జిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

Printed,Published,Edited, & owned by **Rathod Vinod Kumar** Published from **SNEHITHA PUBLICATIONS** Falcon Printing press, # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code :502220, Printed At Falcon Printing Press # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code: 502220, Editor: **Rathod Vinod Kumar.** RNI NO. TELTEL/2023/87655,Cell : 9550021491,7893532721, Gmail: deekshaprabhatelugudaily@gmail.com